

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## అప్స జిల్లా, నియోజకవర్గాల కమిటీల ప్రమాణ స్వీకారం



**నెల్లూరు, ఏప్రిల్ 20, ప్రభాతవార్త విద్య** అదివారం నగరం లో ఏపీ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్(అప్స) నెల్లూరు జిల్లా,నియోజకవర్గాల కమిటీల ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా నారాయణ విద్యాసంస్థల జీఎం వేమిరెడ్డి విజయ భాస్కర్ రెడ్డి, అప్స రాష్ట్ర అధ్యక్షులు సుబ్రహ్మణ్యం రాజు, జిల్లా అప్స గౌరవ అధ్యక్షులు చాట్ల నరసింహారావు, కర్తం ప్రతాప్ రెడ్డిలు, పాల్గొన్నారు. కాగా 40 సంవత్సరాల అప్స బ్రోచర్ను విజయ భాస్కర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విజయ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహ నిర్మాణానికి ఏర్పాటు, ప్రైవేట్ స్కూల్లో పని చేసే టీచర్లకు ఇళ్ల నిర్మాణాలు వంటి విషయాలను మంత్రివర్యులు పొంగూరు నారాయణ దృష్టికి తీసుకుని వెళ్లి నిర్మాణం అయ్యే విధంగా చూస్తాననిహామీ ఇచ్చారు. అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని భారీ కేక్ ను కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అప్స నాయకులు వేమిరెడ్డిని శాలువాలు కప్పి గజమాలాలతో ఘనంగా సత్కరించారు. నగర అధ్యక్షులు సుబ్బయ్య, జిల్లాకార్యవర్గ సభ్యులు, నగర కార్యవర్గ సభ్యులు, కోవూరు ఉదయగిరి, కావలి, సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## మాజీ మంత్రి అనిల్‌ను కలిసిన బట్టేపాటి



**ఇందుకూరుపేట, ఏప్రిల్ 20, ప్రభాతవార్త** మాజీ మంత్రి వర్యులు డాక్టర్ పి.అనిల్ కుమార్‌యాదవ్‌ని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పొలిటికల్ అడ్వైజరి కమిటీ మెంబర్‌గా నియమించిన సందర్భంగా నెల్లూరులోని వారి నివాసంలో రాష్ట్ర వైసీపీ రైతు విభాగం అధికార ప్రతినిధి బట్టేపాటి నరేంద్రరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## తీరు మార్చుకుంటే మీకే మేలు



**కోవూరు, ఏప్రిల్ 20 ప్రభాతవార్త :** రౌడీలుగా, కేడీలుగా అనుమానితులుగా పోలీస్‌స్టేషన్‌లో రికార్డులకు ఎక్కిన వారు ఇకనైనా తమ తీరు మార్చుకుని బుద్ధిగా ఉండాలని ట్రైనీ డీఎస్పీ శివప్రియ అన్నారు. కోవూరు పోలీస్‌స్టేషన్ ప్రాంగణంలో ఆదివారం ఉన్నతాదికారుల ఆదేశాల మేరకు రౌడీ మేళా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇప్పటికైనా ఇటువంటి కేసుల్లో నిందితులుగా నమోదైన వారు తమ తీరు మార్చుకుని సత్రపవర్తనతో ముందుకు సాగాలన్నారు. ఎస్సై ఖాదర్‌బాషా, తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే కాకర్లచే పలు ప్రారంబోత్సవాలు



జలదంకి,ఏప్రేల్20,ప్రభాతవార్తఃముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలరోజున ఉదయగిరి శాసనసభ్యుడు కాకర్ల సురేష్ జలదంకి మండలంలో పలు ప్రారంబోత్సవాలు చేసిరికార్డ్ సృష్టించాడు. మండలపరిదిలోని జమ్మలపాళెంలో ఎస్‌సి కాలనీలో నూతన అంగన్‌వాడి భవనాన్ని ప్రారం బించి కాలనీ వాసుల ముఖాలలో ఆనందం నింపారు.జలదంకి ఉత్తరపు వీదిలో గోకులం షెడ్,పంచాయతి పరిదిలోని గమళ్ళపాళెంలో సిసిరోడ్లు,అలాగే కమ్మపాళెంలో గోకులంషెడ్,అనంతరం ఎంపిడిఒ కార్యాలయ ప్రాంగణంలో నూతనంగ నిర్మించిన అదనపుగదులు,సమీపంలోని వ్యవసాయశాఖ కార్యాలయం ఆవరణలో వ్యవసాయ పనిముట్ల పంపిణి వంటివి చేశారు.ఎర్రటి ఎండను సైతం లెక్కచేయక రెట్టించిన ఉత్సాహంతో ఎంఎల్‌ల అటు చంద్రబాబునాయుడు జన్మదినవుడుకలు,ఇటు ప్రారంబోత్సవాలలో పాల్గొని అందరిచేత ప్రశంశలందుకున్నాడు.ఆయా కార్యక్రమంలో పంచాయతిరాజ్‌శాఖ ఇఇ అయినంపూడి వేణుగోపాల్,ఐసిడిఎస్ సిడిపిఒ పద్మజాకుమారి,ఎంపిడిఒ బ్రహ్మయ్య,వ్యవసాయాదికారిణి శైలజ, ఎన్‌ఆర్‌ఇజిఎస్ ఎపిఒ శ్రీనివాసులు,వెలుగు ఎపిఎం నాగమణి,పిఆర్ఎఇ వాణి,తదితర అదికారులు పాల్గొన్నారు.

## దైవదర్శనానికి వెళ్ళివస్తూ జిల్లా సరిహద్దులో బైక్‌బోల్తా

### – ఇద్దరు యువతీ, యువకులు దుర్మరణం





**మర్రిపాడు,ఏప్రిల్20,ప్రభాతవార్త :** ఇద్దరు యువతీ , యువకులు దైవదర్శనానికి వెళ్ళి తిరుగుప్రయాణంలో రోడ్డు ప్రమాదరూపంలో అనంతలోకాలకు వెళ్ళారు. తమ సమస్యలు, ఈతిబాధలు తీరాలని, కోరినకోర్కెలు నెరవేర్చుకోవాలని పెంచలకోనలోని నర్సింహస్వామిని ప్రార్థించి ఇంటికి వెళ్ళే లోపే వారి ప్రాణాలు అనంతలోకంలో కలిసిపోయాయి.ఈ విషాద సంఘటన జిల్లా సరిహద్దు ప్రాంతమైన మర్రిపాడు అటవీ ప్రాంతంలో ఆదివారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. మర్రిపాడు మండలం కదిరినాయుడుపల్లి సమీపంలో నెల్లూరు - ముంబాయి జాతీయరహదారిపై ఈరోడ్డుప్రమాదం చోటుచేసుకుంది. జాతీయ రహదారిపై వేగంగా ప్రయాణిస్తున్న బైక్ అదుపుతప్పి చెట్టును ఢీకొట్టింది. బద్వేల్ ప్రాంతానికి చెందిన మల్లు నర్సింహులు (26), ఝాన్సీ (26) మోటర్‌బైక్‌లో పెంచలకోనకు వెళ్ళి తిరిగి బద్వేల్ వైపు వెళుతుండగా జాతీయ రహదారిపై ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో బైక్‌పై ప్రయాణిస్తున్న ఇద్దరిలో ఝాన్సీ అక్కడికక్కడే మృతిచెందగా మల్లు నర్సింహులు గాయాలతో ఉండగా చికిత్సకై బద్వేల్ ప్రభుత్వ వైద్యశాలకు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతిచెందాడు. స్థానికుల సమాచారంతో సంఘటనా స్థలానికి చేరుకున్న మర్రిపాడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రోడ్డు ప్రమాదంలో పెయింటర్ మల్లికార్జున మృతి



**కావలి, ఏప్రిల్ 20, ప్రభాతవార్త** కావలి రూరల్ మండలం గౌరవరం సమీపంలో రోడ్డుప్రమాదంలో పెయింటర్ చేజర్ల మల్లికార్జున (32), ఆదివారం మృతిచెందారు. బోగోలు మండలం ముంగమూరు గ్రామానికి చెందిన మల్లికార్జున కావలిలో పెయింట్ పనులు చేసుకుని మేస్త్రి దగ్గర డబ్బులు తీసుకుని తన నివాసానికి వెళ్లేందుకు గౌరవరం సర్వీసురోడ్డులో నుంచి మెయిన్‌రోడ్డుకు వెళుతుండగా వెనుకనుంచి బొలెరో వాహనం ఢీకొనడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. ఆయన భార్య ప్రియాంక ఫిర్యాదు మేరకు కావలి రూరల్ ఎస్ఐ తిరుమలరెడ్డి కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సోమశిల నీటిమట్టం



**అనంతసాగరం, ఏప్రిల్ 20, ప్రభాతవార్త :** మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి ఆదివారం సాయంత్రానికి 0 క్యూసెక్కుల వంతున వరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయంలో 51.798 టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 50, ఎన్ఎఫ్‌సికి200, పెన్నా డెల్టాకు 1000, కండలేరు వరద కాలువకు 0 క్యూసెక్కులు వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 96.622మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

# కరెంటు కోతలు ఫుల్.. అధికారుల సమాధానం నిల్





**తోటపల్లిగూడూరు, ఏప్రిల్ 20 ప్రభాతవార్త** తోటపల్లిగూడూరు మండలంలో అనధికార కరెంటు కోతలతో పిల్లలు, వృద్దులు విలవిల్లాడిపోతున్నారు. కరెంటు అధికారులు మాత్రం తాపీగా ఫోన్లు స్విచ్చు ఆఫ్ చేసుకుని కరెంటు ఆఫీసులో ఎంజాయ్ చేస్తున్నారు. ఇదే సంఘటన తోటపల్లిగూడూరు మండలంలోని కోడూరు పంచాయతీలోని బిట్ వన్ బిట్ టు ప్రాంతాలలో ఇదే దుస్థితి నెలకొంది. శనివారం రాత్రి సుమారు 10 గంటల సమయంలో కరెంటు పోయింది. అయితే కోడూరు పంచాయతీలోని గ్రామస్తులు ఒక అరగంట చూసి ఫోన్‌లు చేయడం మొదలు పెట్టారు. ఎంత సేపు ఫోన్ ట్రై చేసిన నాట్ రిచబుల్ రావడంతో గ్రామస్తులకు అనుమానం వచ్చింది. అప్పుడు మండలంలోని కోడూరు పంచాయతీలో ఉన్న మహాలక్ష్మీపురం మిక్స్ కాలనీకి చెందిన సుమారు 20 మంది స్థానికులు సబ్‌స్టేషన్ వద్దకు వెళ్లారు. గ్రామస్తులు అక్కడికి వెళ్లే సరికి అదే ప్రాంతానికి చెందిన వైసీపీ నాయకుడిని కూర్చోమెట్టుకుని షిఫ్ట్ ఆపరేటర్ పెంచలయ్య మిగతా సిబ్బంది ఆయన చుట్టూ కొర్చొని సుదీర్ఘంగా ముచ్చటించుకుంటున్నారు. కరెంటు లేక పిల్లలు, వృద్దులు ఇళ్లల్లో నుంచి రోడ్డుపైకి వచ్చి రోడ్లమీద కూర్చుంటే మీరు ఏమి పట్టించుకోకుండా వైసీపీ నాయకులతోబాతాకాని ఏమిటని షిఫ్ట్‌ఆపరేటర్ పెంచలయ్యను అడిగారు. ఇక్కడికి ఎవరు రాలేదు. మేము ఎవరితో ముచ్చటించుకోవడం లేదని స్థానికులకు చెప్పి తప్పించుకునే ప్రయత్నం చేశారు. ఇదంతా ఒక విధమైతే అసలు ఫోన్ ఎందుకు పనిచేయడం చేశాడు. ఇదంతా ఒక విధమైన అసలు ఫోన్ ఎందుకు పని చేయడం లేదు అని కరెంటు ఆఫీసులో ఉన్న షిఫ్ట్ ఆపరేటర్ పెంచలయ్యను స్థానికుఉల నిలదీశారు. ఇది బిఎస్ఎన్ఎల్ సిమ్ ఇక్కడ సిగ్నల్ రాదు. మమ్మల్ని ఏం చేయమంటారని షిఫ్ట్ ఆపరేటర్ స్థానికులకు సమాధానం ఇచ్చారు. వచ్చిన స్థానికులలో ఒక వ్యక్తి షిఫ్ట్ ఆపరేటర్ దగ్గర ఉన్న కరెంటు ఆఫీసుకు సంబంధించిన పబ్లిక్ డొమెన్లో ఉన్న సెల్‌ఫోన్‌ను తీసుకుని పరిశీలించారు. అప్పుడు సెల్‌ఫోన్ ఓపెన్ చేసి చూడగా ఫోన్లో గవర్నమెంట్ ఇచ్చిన సిమ్మును ట్రాక్ మార్చి సిగ్నల్ అందకుండా చేయడానికి వ్యక్తి గుర్తించాడు. అప్పుడే సిమ్ సరి చేసి పెట్టి ఆ వ్యక్తి ఆన్ చేయడంతో అప్పటి నుంచి ప్రజలు వద్ద నుంచి ఆ ఫోన్‌కు ఫోన్లు రావడం మొదలు పెట్టాయి. ఇదంతా గ్రామస్తుల సమక్షంలోనే జరగడంతో ఇంకొంత ఆగ్రహావేలకు ప్రజలు గురయ్యారు. ఇంత జరుగుతున్న షిఫ్ట్ ఆపరేటర్ మాత్రం నాకు తెలియదు ఫోను నా దగ్గరే ఉంది నేను మార్చలేదు అని బుకాయించే ప్రయత్నం చేశాడు. కరెంటు ఆఫీసులో ఉండే పబ్లిక్ ఫోన్ ఎందుకు సిగ్నల్ లేదని స్థానికులు కరెంటు ఏఈ ని ఫోన్ ద్వారా సంప్రదించారు. అప్పుడు ఏఈ అప్పుడప్పుడు సిగ్నల్ అందకపోవచ్చు అనే సమాధానం ఇస్తూ వారి ఉద్యోగి అయిన సిఫ్ట్ ఆపరేటర్ పెంచలయ్యను వెనకేసుకుని రావడం ఆయన కాపాడుకునే ప్రయత్నం చేయడం కరెంటు ఆఫీసు వద్ద ఉన్న అందరిని ఆశ్చర్యానికి గురి చేసింది. ఈ విషయమై వార్తా ప్రతినిధి కరెంటు ఆఫీసుకు వచ్చిన స్థానికులలో ఒకరైన కైలాసం రాజాను వివరణ కోరగా ఆయన మాట్లాడుతూ ఇన్ని సంవత్సరాలలో ఒక్క రోజు కూడా మేము కరెంటు ఆఫీసు వద్దకు రాలేదని గత పది రోజులుగా ప్రతి రోజు రాత్రి పగలు తేడా లేకుండా విపరీతంగా కరెంటు తీసివేస్తున్నారని, దీని వల్ల మా ఇళ్లల్లో ఉన్న ముసలి వాళ్లు ఉక్క పోతను తట్టుకోలేక చనిపోయే ప్రమాదం వస్తుందని అలాగే చిన్న పిల్లలైతే రాత్రి పూట దోమల బెడద తట్టుకోలేక పిల్లలకు ఒంటికి బొబ్బర్లు వచ్చి అసౌకర్యానికి గురవుతూ నిద్రలేని రాత్రులు గడుపుతున్నామని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కరెంటు పోతు ఎప్పుడు వస్తది అన్న సమాచారం కోసం కరెంటు ఆఫీసుకు ఫోన్ చేస్తే ఫోన్ ఎత్తి సమాధానం చెప్పే వారు కూడా ఈ సబ్ స్టేషన్‌లో లేరని ఆయన అన్నారు. చిన్న పిల్లలను వృద్దులను మంచాలు మయట వేసి రోడ్లపై పడుకోబెట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని అధికారులు మాత్రం బ్రహ్మండంగా ఇక్కడ డ్యూటీ చేసుకుంటూ నెల్లూరు లో ఏసీ రూముల్లో నిద్రిస్తున్నారని, కనీసం పేద ప్రజలమైన మా గోడు వినే అధికారి కరెంటు ఆఫీసులో లేకపోవడం చాలా బాధ కలిగిస్తుందని తెలిపారు. మామూలుగా కరెంటు పోవడం సహజం అయితే ఒక పది నిమిషాలు అరగంట లోపల కరెంటు పోతే వస్తూ ఉంటుంది. గత పది రోజులుగా పగలైనా రాత్రి అయినా కరెంటు పోతే రెండు గంటలు మూడు గంటలు దాకా తిరిగి కరెంటు రావడం లేదని శనివారం రాత్రి కరెంటు ఆఫీసు వద్దకు ప్రజలతో రావాల్సి వచ్చిందని ఆయన తెలిపారు. కరెంటు ఆఫీసు వద్దకు వచ్చిన తర్వాత ఇక్కడ డ్యూటీలో ఉన్న సిబ్బంది ప్రవర్తిస్తున్న విధానం చూసి బాధతో పాటు ఆవేశం కూడా వస్తుందని ఆయన అన్నారు. అది ఏమిటంటే కరెంటు లేక ప్రజలు రోడ్లపై వీదులలో పసిబిడ్డలను ఎత్తుకుని ఉంటే కరెంటు ఆఫీసు సిబ్బంది మటుకు కొంత మంది వైసీపీకి సంబంధించిన వ్యక్తులను సిబ్బంది మధ్యలో కూర్చోబెట్టుకుని వారితో ముచ్చట్లు పెట్టుకుని లాగానే కైలాసం రాజా తెలిపారు. ఇంత భారీగా కరెంటు కోతలు ఎందుకు జరుగుతున్నాయో ఉన్నతాధికారులు విచారణ జరిపించి కరెంటు కోతలు నివారించేందుకు చర్యలు తీసుకోవానలి రాజా కోరారు.

# మాలకొండ దేవాలయ పనితీరుపై సీఎం ఆరా ...!

## పత్రికా కథనాలకు స్పందించిన సీఎం పేషీ..!



**వలేటివారిపాలెం ఏప్రిల్ 20 ప్రభాతవార్త** మాలకొండ నందలి శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహ స్వామి దేవాలయ నిర్వహణా తీరుతెన్నులపై ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టిసారించారు. విచారణకు ఆదేశించారు. మాలకొండ ఆలయ నిర్వహణ లోపభూయిష్టంగా ఉండడంతో ఈ నెల5న ప్రభాతవార్తతోపాటు పలు మీడియాల్లో కథనాలు ప్రచురిత`మైనాయి. దీంతో ముఖ్యమంత్రి, దేవాదాయశాఖ మంత్రి ఆదేశాలతో దేవాదాయశాఖ కమీషనర్ విచారణకు ఆదేశించారు.గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల డిప్యూటీ కమీషనర్ కె.బి శ్రీనివాసరావుకు ప్రాథమిక విచారణ బాధ్యతలు అప్పగించారు. ఈ నేపద్యంలో ఆయన శనివారం మాలకొండ వచ్చారు. నిజానిజాలుపై ప్రాథమిక విచారణ చేపట్టారు.ఆలయ డీసీ సాగర్‌బాబును వివరణ కోరారు.దీంతో అధిక ధరలకు అమ్ముతున్నది వాస్తవమేనని ఆలయఅధికారి వివరించారు. అయితే అధిక ధరలు నియంత్రణకు చేపట్టిన చర్యలు వివరించా రు.షాపుల వద్ద ఆలయసిబ్బం దిని అప్రమత్తం చేస్తున్నట్లు విచారణాధికారికి వివరించారు.

**వివరాల్లోకి వెళితే..** మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహాస్వామి వారిని ప్రతి శనివారం వేల మంది భక్తులు దర్శించి పూజా కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు.ప్రధానంగా వీరికి సకల సౌకర్యాలతో సకాలంలో స్వామివారి దర్శనం కల్పించడంలోనూ,ఉచిత అన్నదాన ప్రసాదాలు అందించడంలోనూ అధికారులు విఫలమైనారు. ఆలయ నిర్వహకుల పనితీరూ భక్తులకు అసౌకర్యంగా మారింది.హిందూ దేవాలయమైన మాలకొండలో నిత్యఅన్నదాన కార్యక్రమంలో అన్యమతప్రచారానికి చెందిన ఇస్తరాకులను ఇటీవల వినియోగించారు. స్వామివారి ప్రత్యేక దర్శనక్యూ వద్ద భక్తులను, ఆలయప్రాంగణంలోనికి వాహనాలను అనుమతించడంలో ఆలయసిబ్బందికి, పోలీసులకు మద్య ఇటీవల వాగ్వాదం నెలకొంది.అదేవిధంగా ధరలు అధిక రేట్లుకి అమ్ముతున్నారు.ఈ ఏడాది ఏప్రిల్ మొదటి వారంలో రూ.30లు అమ్మాల్సిన టెంకాయను రూ.100లకి అమ్మారు. రూ.50లు చొప ్పన వసూలు చేయాల్సిన కారు పార్కింగు రుసుమును రూ.80,రూ.100లు చొప్పున వసూలు చేశారు.ఈ విషయమై భక్తులు గగ్గోలు పెట్టారు. పలువురు ఆలయ డీసీ సాగర్‌బాబుకు పిర్యాదు చేశారు. ఈ విషయాలను ప్రభాతవార్తతో పాటు పలు మీడియాల్లో పలు వార్తా కథనాలు ప్రచురితమై ̲నాయి.ఈ నేపద్యంలో శనివారం మాలకొండ వచ్చిన గుంటూరు,ప్రకాశం,నెల్లూరు జిల్లా డిప్యూటీ కమీషనర్ కె.బి శ్రీనివాసరావు పత్రికా కథనాలపై ఆరా తీశారు.ఆలయ అధికారి సాగర్‌బాబును వివరణ కోరారు.ఇందుకు సాగర్‌బాబు అధిక ధరలకు అమ్మినది వాస్తవమేనని వివరించారు.ధరలు అదుపునిమిత్తం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.షాపుల ఎదుట తమ సిబ్బందికి డ్యూటీలు వేసి నిర్ణీత ధరలకే అమ్మేటట్లు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా విచారణాధికారి కె.బి శ్రీనివాసరావు మాట్లాడుతూ పత్రికా కథనాలపై విచారించామని నివేదికను కమీషనర్‌కి సమర్పించనున్నట్లు తెలిపారు.

## జలదంకిలో సిఎం చంద్రబాబునాయుడి జన్మదిన సంబరాలు

### బారి కేక్ కట్‌చేసిన కాకర్ల



**జలదంకి, ఏప్రిల్ 20,ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 75వ జన్మదిన వేడుకలను జలదంకి మండలంలో ఆదివారం ఆపార్టీ నేతలు కార్యకర్తలు పండుగల జరుపుకున్నారు.ఉదయం జమ్మలపాళె ప్రధానగ్రామంలో నేతలు జాజుల కోటయ్య,పోలుబోయిన మాలకొండయ్య సింగమనేని మనోజ్‌యాదవ్,కాకు శ్రీకాంత్‌యాదవ్‌ల ఆద్వర్యంలో ముఖ్యఅతిదిగ విచ్చేసిన ఉదయగిరి శాసనసభ్యుడు కాకర్ల సురేష్‌కు డిజె సౌండ్స్,బాణాసంచాపేలుళ్ళు,పూలవర్షాలమద్య ఘనస్వాగతం పలికారు.గ్రామకూడలిలో ఏర్పాటుచేసిన కేక్‌ను ఎంఎల్‌ల కాకర్ల సురేష్ తనచేతులమీదుగకట్‌చేశారు.స్వీట్లు పంచుకున్నారు.ఈసందర్భంగ తెలుగుయువత నవ్యాంధ్ర నిర్మాత,అమరావతి సృష్టికర్త డైనమిక్ సిఎం నారాచంద్రబాబునాయుడు జిందాబాద్,ఎంఎల్ఎ కాకర్ల నాయకత్వం వర్ధిల్లాలి వంటి నినాదాలతో ఆప్రాంతాన్ని మారుమ్రోగించారు.అనంతరం మండలపార్టీ అద్యక్షుడు పులిగుంట మధుమోహన్‌రెడ్డి ఆద్వర్యంలో జలదంకి ఆర్‌టిసి బస్టాండ్ ఆవరణలో రికార్డ్ స్థాయిలో ఏర్పాటుచేసిన 75కెజిల బారీ కేక్‌ను శాసనసభ్యుడు కాకర్ల చేతులమీదుగ కట్‌చేసిన వైనం అద్భుతంగ సాగింది.మండలపార్టీ నాయకులు అందరు తరలిరాగ స్థానికంగ వున్న మధుమోహన్‌రెడ్డి అనుచరులు పులిగుంట మహేంద్రరెడ్డి,ఒంగోలు మదన్,ఏగూరి రఘు,కుంకు వెంకటేశ్వర్లు,ఒంగోలు మాల్యాద్రి,తిరుపతయ్య తదితరులు చంద్రబాబునాయుడు జిందాబాద్,యువసారధి నారా లోకేష్ జిందాబాద్ ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ జిందాబాద్,ఉదయగిరి అభివృద్ధి ప్రధాత కాకర్ల సురేష్ నాయకత్వం వర్ధిల్లాలి వంటి నినాదాలు మారుమ్రోగించారు.ఒకరకంగ చెప్పాలంటే జలదంకి చరిత్రలో ఎపుడు,ఎవరికి జరగని విదంగ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పుట్టినరోజు వేడుకలు జరిపారు.మధుమోహన్‌రెడ్డి పిలుపునందుకొని ఆయన అనుచరులు బారీ ఫ్లెక్సీల ఏర్పాటు,డిజె సౌండ్స్ డప్పువాయిద్యాల నడుమ పూలవర్షమే కురిపించి వేకుకలను ఘనంగా నిర్వహించి ఔరా అనిపించారు.ఈకార్యక్రమంలో సీనియర్‌నేత వంటేరు జయచంద్రారెడ్డి,పూనూరు భాస్కర్‌రెడ్డి, వినోద్‌నాయుడుమాదిరెడ్డి సుబ్బారెడ్డి,కరియావుల అప్పలనాయుడు మందపల్లి మాల్యాద్రి,డాక్టర్ పివి రమణయ్య,ఎంపిపి గోచిపాతల వెంకటరమణయ్య,జలదంకి ఉపసర్పంచ్ కూరపాటి మాలకొండారెడ్డి,మండల కోఆప్షన్ సభ్యుడు ఫయాజ్,గోసు ప్రసాద్‌యాదవ్ తదితర మండల నేతలంతా విచ్చేసిన ఈవేడుకలకు అతిదిలుగ మాజి ఎంఎల్ఎ కంభం విజయరామిరెడ్డి,మాజి జట్‌పి చైర్మన్ చెంచల్‌బాబు యాదవ్ లను ఘనంగ సత్కరించారు.

## కలయిక విజ్ఞానకేంద్రం

### వేసవి శిక్షణా శిబిరం



**కావలి, ఏప్రిల్ 20, ప్రభాతవార్త** కావలి పట్టణంలోని కలయిక విజ్ఞానకేంద్రం ఆధ్వర్యంలో ఈ నెల 24వ తేదీనుంచి వేసవి శిక్షణాశిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఆదివారం కావలి రామ్మూర్తి పేటలోని షిరిడిసాయి మందిరం వద్ద ఉన్న కలయిక విజ్ఞానకేంద్రంలో సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఈ విజ్ఞానకేంద్రం కన్వీనర్లు యిలింద్ర లావణ్య, జి.రాంప్రసాద్, సలహాదారులు, విశ్రాంత ప్రధానోపాధ్యాయిని చాకలికొండ శారదలు మాట్లాడారు. విద్యార్థులకు వేసవి శెలవులు ప్రారంభమవుతున్న దృష్ట్యా పాఠశాలల విద్యార్థులకు పాటలు, చిత్రలేఖనం, చక్కని చేతివ్రాత, ఇండోర్‌గేమ్స్‌లో శిక్షణ ఇచ్చేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నామన్నారు. దాదాపు 50 మంది విద్యార్థులు వేసవి శిక్షణాశిబిరంలో పేర్లు నమోదు చేసుకున్నారన్నారు. ఇంకా చేరదలచిన విద్యార్థులు ఈ నెల 23వ తేదీలోగా పేర్లు నమోదుచేసుకోవాలన్నారు. వివరాలకు కలయిక విజ్ఞానకేంద్రాన్ని సంప్రదించాలని కోరారు. ఈ సమ్మర్‌క్యాంప్ విజయవంతం అయ్యేందుకు అందరూ సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో హరినారపరెడ్డి, చెన్న వెంకటరామయ్య, గోపీకృష్ణ, ఎస్.రామచంద్రయ్య, ఎం.రజనీకాంత్, డాక్టర్ నితీష్, పార్వతీశంకర్, నాగలక్ష్మి, వేళ్లరమ, తదితరులు పాల్గొన్నారు.

## సిఎం చంద్రబాబు జన్మదినోత్సవం సందర్భంగా 'కాసా' ప్రత్యేక పూజలు



**అనంతసాగరం , ఏప్రిల్ 20, ప్రభాత వార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు జన్మదినం సందర్భంగా ఆదివారం అనంతసాగరం మండలం బి.అగ్రహారంలో నికోదం డరామస్వామి వారి ఆలయంలో టిడిపి నాయకులు కాసా సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ సర్పంచ్ కాసా విజయమ్మ, కాసా పెద్దసూరారెడ్డి, లక్కిరెడ్డి, సుబ్బారెడ్డి, గూడూరు వెంకటరెడ్డి, గూడూరు వెంకటేశ్వర్లురెడ్డి, గుద్దేటి వెంకటరెడ్డి, సుబ్బారెడ్డి, కాసా భాస్కర్‌రెడ్డి అందే విజయ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

## అట్టహాసంగా చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలు



**కలువాయి ఏప్రిల్ 20 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జన్మదిన 75 వేడుకలను కలువాయిలోని టిడిపి నాయకులు పార్టీ కార్యాల యం లో అట్టహాసంగా నిర్వహిం చారు.ఈ సందర్భంగా నాయకులు కేకున్ కట్ చేసి అందరికి పంచి పెట్టారు ఈ సంద ర్భంగా మండల పార్టీ అధ్యక్షులు గోను గుంట వెంకటేశ్వర్లు నాయుడు మాట్లాడు తు వెంకటగిరి శాసనసభ్యులు కురు గొండ్ల రామకృష్ణా సూచనల మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు తెలిపారు. అటు సంక్షే మం.ఇటు అభివృద్ధి రెండు కళ్ళుగ చేసుకొని పరిపాలన సాగిస్తున్న ఆదర్శ ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు అని ఆయన కొనియాడారు.రానున్న నాలుగు సంవత్సరాలలో పోలవరం పూర్తి అవుతుంది, అమరావతి అద్భుత రాజదానిగా రూపుదిద్దుకుంటుందని ఆయన స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో పెంచల కోనం ట్రస్టు బోర్డు మాజీ మెంబర్ చల్లా రఘురామిరెడ్డి, క్లస్టర్ ఇంచార్జిలు గడ్డం కిషోర్‌రెడ్డి, జగదల్‌నాయుడు, చల్లా శివారెడ్డి,తిప్పిరెడ్డి సుధాకర్‌రెడ్డి, సూర్యనారాయణ,డాక్టర్ రాజేష్, సిహెచ్ ప్రసాద్, నాలే పెంచలయ్య, టిడిపినాయకులు,కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## రాష్ట్రానికి మంచి భవిష్యత్తు చంద్రబాబుతోనే సాధ్యం



**ఆత్మకూరు,ఏప్రిల్20,ప్రభాతవార్త:** ఆత్మకూరు పట్టణంలో ఆదివారం ఆంధ్రరాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. వేలాదిమంది టిడిపి అభిమానులు , కార్యకర్తలు, నాయకులు ఆత్మకూరు పట్టణంలోని మార్కెట్ యార్డ్ ఆవరణలో ఆగమ శాస్త్ర పండితులు , దేవాదాయ శాఖ అధికారుల సమక్షంలో రాష్ట్ర దేవాదాయ-ధర్మాదాయ శాఖామంత్రి ఆనం రామ నారాయణరెడ్డి ఆధ్వర్యంలో సిఎం చంరదబాబు నాయుడు సంపూర్ణ ఆయురారోగ్యాలు, దీర్ఘాయుష్షును కోరుతూ అత్యంత వైభవంగా మహా హోమాన్ని నిర్వహించారు.ఈసందర్భంగా మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రానికి మంచి భవిష్యత్తు కావాలంటే చంద్రబాబుతోనే సాధ్యమన్నారు.ఆయనకు సంపూర్ణమైన ఆయుష్షను ప్రసాదించాలని ,ప్రపంచంలోని తెలుగు వారందరికీ , సుదీర్ఘకాలం రాష్ట్రానికి ఆయన సేవలు అందించాలని ఈ మహా హోమాన్ని చేపట్టామన్నారు. నవ నది జలాలతో సప్త కలశాలతో శాస్త్రోక్తంగా ధన్వంతరీ మాతను వేడుకొని సకల పూజాకార్యక్రమాలతో ఈ హోమక్రతువును విజయవంతంగా పూర్తిచేశారు. ఈ హోమ ఫలితం సంపూర్ణంగా చంద్రబాబు నాయుడుకి దక్కాలని ప్రతి ఒక్కరూ ఆశీస్సులు అందించారన్నారు. ఈకార్యక్రమానికి హాజరైన సుమారు 8వేల మంది పేదలకు వస్త్రాలు పంపిణీ చేశామన్నారు. ప్రతి ఒక్కరికి తిరుమల శ్రీవెంకటేశ్వరస్వామి ప్రసాదమైన లడ్డును అందించామన్నారు. ఆత్మకూరు శాసనసభ్యుడిగా, ఈప్రాంత ప్రజా ప్రతినిధిగా, రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రిగా ఇంతటి భాగ్యం తనకు లభించడం అదృష్టంగా భావిస్తున్నానని ఆనం పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో నుడా చైర్మెన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, గిరి నాయుడు, ధనుంజయరెడ్డి, సివిల్ సప్లయిస్ రాష్ట్ర డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి, శ్రీకాళహస్తి దేవస్థానం ఇఒ బాపిరెడ్డి, జిల్లా దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమీషనర్ జనార్ధన్‌రెడ్డి, వేలది మంది టిడిపి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## ముగిసిన అగ్నిమాపక వారోత్సవాలు



**వింజమూరు, ఏప్రిల్ 20, ప్రభాతవార్త :** వింజమూరు మండల అగ్నిమాప కేంద్ర ఆధ్వర్యంలో ఈనెల 14వ తేదీన ప్రారంభమైన అగ్నిమాపక వారోత్సవాలు 20వ తేదీ ఆదివారంలో ముగిశాయి. ముగింపు సమావేశం స్థానిక అగ్ని మాపక కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్రాధికారి ఎం.చంద్రమౌళి మాట్లాడుతూ వేసవిలో అనుకోకుండా అగ్నిప్రమాదాలు జరుగుతుంటాయని సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. అలాగే ప్రజలు తమ పరిసరాలను అగ్ని ప్రమాదాలకు దూరంగా ఉండేలా చూసుకోవాలని తెలిపారు. అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు అగ్ని మాపక పరికరాలతో ఏ విధంగా నియంత్రించాలో వాటి నివారణ మార్గాలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ప్రమాదం జరిగినప్పుడు భయపడి పోయి ఉన్నట్లయితే ప్రమాదం మరింత ఎక్కువ అవుతుందన్నారు. కామట్టి ధైర్యంతో ప్రమాదాన్ని ఎదుర్కోవాలన్నారు. ఏదైనా అగ్నిప్రమాదం సంబంధించిన 101 లేదా 08629-249101 కు సమాచారం అందించాలన్నారు. కాబట్టి ప్రజలు వేసవి కాలంలో తగిన జాగ్రత్తలు తీసుకుని అగ్ని ప్రమాదాలు కాకుండా చూసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది మహేంద్ర, గోపి, తిరుపతయ్య, వెంకటేశ్వర్లు,రమేష్, మాధవ తదితరులు ఉన్నారు.

## రోడ్డా వారి పెళ్లి సందడిలో మేకపాటి



**వింజమూరు, ఏప్రిల్ 20, ప్రభాతవార్త :** వింజమూరు మండలం ఊటుకూరు గ్రామా నికి చెందిన మాజీ ఎంపీటీసీ రోడ్డా కొండ య్య ఊటుకూరు సర్పంచ్ వెంగమ్మ దంప తుల కుమారుడు మహేష్ వివాహ వేడుక లకు ఉదయగిరి వైసీపీ నియోజకవర్గ సమన్వ యకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి హాజర వియ్యారు. వింజమూరులోని వీఆర్ ఫంక్షన్ ప్లాజాలో జరిగిన ఈ కార్యక్రమంలో వధూవరులను మంగళాక్షింతలతో ఆశీర్వదించి నిండు నూరేళ్ల చల్లగా వర్ధిల్లాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట తదితరులు ఉన్నారు. ఈకార్యక్రమంలో ఆయన వెంట జడ్పీటీసీ సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి, మండల కన్వీనర్ రేవనూరు శ్రీనివాసరెడ్డి, వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు పల్లాల కొండారెడ్డి, జిల్లా జాయింట్ సెక్రటరీ గణపం రమేష్‌రెడ్డి, మాజీ కన్వీనర్ మద్దూర్ లక్ష్మీ ప్రసాద్‌రెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ మల్రెడ్డి విజయ్ కుమార్‌రెడ్డి, కాటం రవీంద్రారెడ్డి, ఇర్మియ, ఇతర నాయకులు తదితరులు ఉన్నారు.

## కూకటి వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో నారా చంద్రబాబునాయుడు పుట్టిన రోజు వేడుకలు



**ఇందుకూరుపేట, ఏప్రిల్ 20, ప్రభాతవార్త :** ఇందుకూరుపేట మండలం జగదేవిపేట గ్రామంలో కూకటి వెంకటేశ్వరరెడ్డి ఆధ వ్యర్యంలో నారా చంద్రబాబునాయుడు 75వ జన్మదిన సందర్భంగా ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్య క్రమా నికి ముఖ్య అతిదిగా చెంచు కిషోర్ నెల్లూరు పార్లమెంటు ఆర్గనైజింగ్ సెక్రటరీ పీఎల్ రావు రాష్ట్ర బీసీ సాధికార సమితి అధ్యక్షులు హాజరై కేక్ కట్ చేసి చంద్రబాబునాయుడు సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విజన్ గల నాయకుడు అని, సుదీర్ఘ రాజకీయ అనుభవం గల వ్యక్తి పాఠశాల విద్యాభ్యాసం నుండి రాజకీయాలకు వచ్చిన వ్యక్తి ఆంధ్ర రాష్ట్రానికి నాలుగు సార్లు ముఖ్యమంత్రి గా చేసిన వ్యక్తిగా ఐటీ రంగాన్ని పూర్తి అభివృద్ధి చేసిన వ్యక్తిగా సంస్కరణల సృష్టికర్తగా, అమరావతి పునర్నిర్మాణ కర్తగా అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు ఎడ్యుకేషనల్ అకాడమి బంపర్ ఆఫర్



**కోవూరు, ఏప్రిల్ 20 ప్రభాతవార్త :** కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థులు రానున్న పదవ తరగతి ఫలితాల్లో 590 మార్కులు సాధిస్తే పచ్చిపాల రామనాథమ్మ ఎడ్యు కేషనల్ అకాడమి ద్వారా రూ. లక్ష అందజేయడం జరుగు తుందని ఎడ్యుకేష నల్ అకాడమి అధ్యక్ష, కార్యదర్శులు పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి, డాక్టర్ పచ్చిపాల మల్లికార్జునరెడ్డిలు తెలిపారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ 590 మార్కులు ఎంతమంది సాధించినా వారికి ఒక్కొక్కరికి రూ. లక్ష బహుమతి అందజేయడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా విద్యార్థుల్లో దాగి ఉన్న పోటీతత్వాన్ని వెలికి తీసేందుకే తమ అకాడమి ద్వారా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించడం జరిగిందన్నారు. బయాలజీ విభాగం లో బుల్లి శాస్త్రవేత్తలుగా మారే వారికి తమ అకాడమి ద్వారా వారిలో దాగి ఉన్న నైపుణ్యాలను మరింత వెలికి తీసేలా తగు చొరవ తీసుకుంటామన్నారు. పాఠశాలలో పలు మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించి వేసవి సెలవులు పూర్తయ్యేలోగా ఆ పనులను పూర్తి చేసేలా ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.

## స్వర్ణాంధ్ర సృష్టి కర్త చంద్రబాబు నాయుడు



**కోవూరు, ఏప్రిల్ 20 ప్రభాతవార్త :** కోవూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఆదివారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 75వ జన్మదినం సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు ఇంతా మల్లారెడ్డి , ఇతర పార్టీల నాయకుల ఆధ్వర్యంలో రోగులకు రొట్టెలు, పండ్లు, పాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందు చూపుతో తీసుకున్న అనేక నిర్ణయాలు రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో పయనింపజేసేందుకు చొరవ చూపుతున్నాయన్నారు. గత ప్రభుత్వంలో రహదారుల అభివృద్ధికి పైసా కూడా మంజూరు చేసిన దాఖలాలు లేవన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రహదారుల అభివృద్ధికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో వివిధ దేశాల నుంచి పరిశ్రమలు పెట్టేందుకు ఎంతోమంది ఉత్సాహం చూపుతున్నారన్నారు. రానున్న రోజుల్లో ఆంధ్రప్రదేశ్ పరిశ్రమల హబ్‌గా మారుతుందని ఈ సందర్భంగా ధీమా వ్యక్తం చేశారు. ఒకవైపు తిరుమలను అపవిత్రం చేసిన వైసీపీ నాయకులు ఇప్పుడు గగ్గోలు పెట్టడంలో ఆంతర్యం ఏమిటన్నారు. ఇప్పటికైనా ప్రతిపక్ష పార్టీ తమ తీరు మార్చుకోవాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు పబ్బారెడ్డి మల్లికార్జునరెడ్డి, బెల్లంకొండ విజయకుమార్, పి. మధుసూదన్‌రావు, సాయిరెడ్డి, వెంకటేశ్వర్లు, చెన్నకేశవరెడ్డి, లోకేష్, జనసేన నేత అల్తాఫ్, మదన్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

## వడదెబ్బకు పలు జాగ్రత్తలు తీసుకోవాలి



**కోవూరు ఏప్రిల్20పభాతవార్త :** రోజురోజుకు తీవ్రరూపం దాల్చుతున్న సూర్యతాపానికి ఇప్పటి నుంచే పలు జాగ్రత్తలు తీసుకొంటే ఎండవేడిమి నుంచి పిల్లలను, వృద్ధులను కాపాడుకోవచ్చని డాక్టర్ వెంకటాచలపతి గౌడ్ తెలిపారు. ఆదివారం కోవూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో కూలీలు, రైతులు, కార్మికులు ఎక్కువగా ఎండలో పనిచేస్తున్నారని అలాంటి వారు వడదెబ్బ తగలకుండా వేసవిలో పలుజాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎండలో వెళ్ళాల్సివస్తే వెడల్పు టోపీలు ధరించాలన్నారు. ముఖ్యంగా నీరు, ద్రవపదార్థాలను ఎక్కువగా తీసుకోవాలన్నారు. ప్రస్తుతం ఈ వేసవిలో ఆహారం తక్కువ మోతాదులో ఎక్కువసార్లు తీసుకోవాలన్నారు. ప్రస్తుతానికి దాహం ఉన్న లేకపోయిన ఉప్పు కలిపిన బ్లూకోజ్‌ను తాగాలన్నారు. ఈ వేసవిలో శరీర ఉష్ణోగ్రత 105 ఎఫ్ కంటే ఎక్కువగా ఉంటే వెంటనే ఆసుపత్రిలో చికిత్స చేసుకోవాలన్నారు. ముఖ్యంగా వడదెబ్బ లక్షణాలు తీవ్రమైన తలనొప్పి, నీరసంగా ఉండటం , చర్మం పొడిబారడం లాంటి లక్షణాలు ఉంటే వీలైనంత మెరుగైన వైద్యసేవలు అందించాలన్నారు. ఆసుపత్రికి వెళ్ళే సమయంలో శరీర ఉష్ణోగ్రత తగ్గించేందుకు తడిగుడ్డతో అనేక సార్లు తుడవాలన్నారు. వేసవికాలంలో ద్రవపదార్థాలు ఎక్కువగా సేవించాలన్నారు.

## వైభవంగా ఈస్టర్ వేడుకలు



**కోవూరు, ఏప్రిల్ 20ప్రభాతవార్త :** కోవూరులోని వెలసి ఉన్న శారాబిలాక్ సెంటినరీ తెలుగు బాప్టిస్ట్ చర్చిలో ఆదివారం ఈస్టర్ ప్రార్థనా వేడుకలను ఘ ంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ డి.రాజేష్ మాట్లాడుతూ ప్రేమకు దయాగుణానికి చిహ్నంగా నిలిచి ప్రపంచాన్ని తన ప్రేమతో నింపిన దేవుడైనయేసు తిరిగి లోకానికి వచ్చిన పవిత్రమైన రోజే ఈస్టర్ పర్వదినమని ఆయన వివరించారు. ఈ సందర్భంగా ప్రత్యేక



ప్రార్థనాలను చేపట్టారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ కె. రత్నానందరావు, కార్యదర్శి టి. మోహన్, వైస్ చైర్మన్ ఎం. ఫ్రాన్సిస్, కోశాధికారి ఎన్. కుమార్, తదితరులు ఉన్నారు.

## ఆడపడుచుల ఆర్థికాభివృద్దే ధ్యేయం



**ఉదయగిరి, ఏప్రిల్ 20, ప్రభాతవార్త :** ఆడ పడుచులు అన్ని రంగాల్లో ఆర్థికంగా అభి వృద్ధిచెందడమే తమ ధ్యేయమని ఉద య గిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పేర్కొ న్నారు. సోమవారం నెల్లూరు జిల్లా ఉదయ గిరిలో బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్, ఈ డబ్ల్యూఎస్ ఆధ్వర్యంలో మహిళల కోసం ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు స్వయం ఉపాధి కల్పించేందుకు ఇది గొప్ప అవకాశం అన్నారు. మూడు నెలల పాటుశిక్షన పొందిన తర్వాత ఉచితంగా కట్టు మిషన్లు అందించబడతాయన్నారు. అనంతరం మహిళలు టీం సభ్యులుగా ఏర్పడి పారిశ్రామికంగా అభివృద్ధి చెందవచ్చని పేర్కొన్నారు. ఈశిక్షణ కార్యక్రమం 90 రోజుల పాటు కొనసాగుతుందని, రోజుకు నాలుగు గంటల పాటు టైలరింగ్ శిక్షణ అందించనున్నారని తెలిపారు. శిక్షణ పూర్తి చేసిన మహిళలకు సుమారు రూ.24వేలు విలువైన కుట్టు మిషన్లు ఉచితంగా అందజేస్తామన్నారు. ఈ పథకం ద్వారా మహిళలు స్వయం ఉపాధిని పొందడమే కాకుండా, వ్యాపార రంగంలోకి అడుగుపెట్టి ఆర్థికంగా స్థిరపడవచ్చని ఎమ్మెల్యే తెలిపారు.

## ఎమ్మెల్యే ఆధ్వర్యంలో చంద్రన్నకు ఆకాశమంత అభిమానిన్ని చాటిన ప్రజానీకం



**ఉదయగిరి, ఏప్రిల్ 20, ప్రభాతవార్త** ఉదయగిరినియోజకవర్గంలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆధ్వర్యంలో వాడవా డ లా నివనిర్మాణ దీక్ష దక్షుడు అమ రావతి రూపశిల్పి పట్టిసీమ, పోల వరం నిర్మాణ కృషివలుడు నేటి దేశ రాజకీయంలో పరిణితి చెందిన రాజనీ తిజ్ఞుడు యువతకు స్ఫూర్తి ప్రదాత ప్రజా శ్రేయస్సు అతని ధ్యే యం కా లంతో పోటీ పడే తెలుగు చంద్రుడు, సవాళ్లను స్వీకరిస్తూ సంక్షోభంలోనూ అద్భుతాలు సృష్టించగల సైనికులు అలుపెరగని పోరాటయోధుడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 75వ జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. 75 ఏళ్ల నవ యువ నాయకుడు చంద్రన్న పుట్టిన రోజును పురస్కరించుకుని వింజమూరు ప్రధాన పార్టీ కార్యాలయంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. యువత పెద్ద ఎత్తున పాల్గొని రక్తదానం చేసి పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొన్నారు. అదేవిధంగా నియో జకవర్గంలోని 8 మండలాలలో మండల నాయకుల ఆధ్వర్యంలో చంద్రన్న పుట్టిన రోజు వేడుకలను నిర్వ హించారు. ఎమ్మెల్యే కాకర్ల సురేష్ జలదంకి, కలిగిరి, వింజమూరు, ఉదయగిరి, మండలాల్లో జరిగిన పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పుట్టిన రోజులు పురష్క రించుకుని నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటికే అభివృద్ధి పనులు చేపట్టి పూర్తి చేసుకున్న 75 అభివృద్ధి కార్యక్రమాలను మండుటెండను సైతం లెక్కచేయక సుడిగాలి పర్యటన చేస్తూ ఎంతో ఓర్పు నేర్పుతో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ప్రారంభించారు. ముఖ్యంగా సీసీ రోడ్లు, అంగన్‌వాడీ భవనాలు, నూతన భవనాలు, గోకులం షెడ్లను ప్రారంభించారు. నాయకులు, అభిమానులు చంద్రన్నపై ఆకాశమంత అభిమానాన్ని చాటుతూ పోటీపడి మరి పెద్ద ఎత్తున పుట్టిన రోజు సంబరాలు చేసుకున్నారు. ఎమ్మెల్యే కాకర్ల సురేష్ చేప ట్టిన కార్యక్రమాలలో వేలాదిగా టీడీపీ నాయకులు, కార్యకర్తలు హాజరై పండుగ వాతావరణంలో అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అపారమైన అనుభవం సమర్ధవంతమైన పాలనతో రాష్ట్రానికి మంచి భవిష్యత్తు అందించే ఏకైక నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి జన్మదిన వేడుకల్లో పాల్గొని చంద్రన్నకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే కాకర్ల సురేష్ వెంట మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి, మాజీ జడ్పీ చైర్మన్ పొన్నుమోయిన చంచల బాబు యాదవ్, ఎనిమిది మండలాల మండల కన్వీనర్లు, మండల నాయకులు, కూటమి నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## మెగా రక్తదాన శిబిరం



వింజమూరు, ఏప్రిల్ 20 ,ప్రభాతవార్త ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడు జన్మదినోత్సవాన్ని పుం ష్కరించుకుని స్థానిక తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయంలో మెగా రక్తదాన శిబిరాలు నిర్వహించారు. రెడ్ క్రాస్ సొసె టీ ఆధ్వర్యంలో జరిగిన ఈ శిబిరంలో సు మారు 80 మంది యువత తమ రక్తాన్ని దానం చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్, రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు కేవీ రత్నం, ఎం.గోపాల్‌రెడ్డిలు మాట్లాడుతూ రక్తదానం మరొకరి ప్రాణదానంగా ఉంటుందని తెలిపారు. ప్రస్తుత పరిస్థితులలో రోడ్డు ప్రమాదాలు వాహన ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని అలాంటి వారికి రక్తం యొక్క అవసరం ఎక్కువగా ఉంటుందని ఇలాంటి రక్తదాతల వల్ల సేకరించిన రక్తం వారి ప్రాణాలను కాపాడుతుందన్నారు. కావున రక్తదానంపై అపోహాలు లేకుండా ప్రతి ఆరు నెలలకు ఒక సారి తమ రక్తాన్ని దానం చేసినట్లయితే మన శరీరంలో కొత్త రకం ఉత్పత్తి అయి ఆరోగ్యకరంగా ఉంటామన్నారు. యువత ఇలాంటి కార్యక్రమాలకు ముందుండి పది మందికి సహాయం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లుయాదవ్, వనిపెంట వెంకట సుబ్బారెడ్డి,మాజీ సొసైటీ చైర్మన్‌జూపల్లి రాజా రావు, పాములపాటి మాల్యాద్రి, చింతం సుబ్బారెడ్డి, ఇతర నాయకులు, కార్యకర్తలు, యువత ఉన్నారు.

## స్వర్ణాంధ్ర సృష్టికర్త భావితరాలకు స్ఫూర్తి చంద్రబాబు



**ఇందుకూరుపేట, ఏప్రిల్ 20, ప్రభా తవార్త :** స్వర్ణాంధ్ర సృష్టికర్త భావి తరాలకు స్ఫూర్తి ముఖ్యమంత్రి చంద్రబా బునాయుడు అని మండల టీడీపీ కన్వీ నర్ వీరేంద్ర చౌదరి తెలిపారు. మండ లంలోని కొత్తూరు తెలుగుదేశం పార్టీ కార్యా లయంలో ఆదివారం చంద్రబాబు నాయడు పుట్టిన రోజు వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి సంబ రాలు జరుపుకున్నారు. తదుపరి సీతారామ చంద్ర స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఇందుకూరుపేట సామాజిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వీరేంద్ర మాట్లాడుతూ 75 సంవత్సరాల నవ యువ నాయకుడు నారా చంద్రబాబునాయుడు అని తెలిపారు. చంద్రబాబునాయుడు నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తగా పని చేస్తున్నందుకు గర్విస్తున్నానన్నారు. మునగాల రంగారావు, గంపల అనిల్ కుమార్, కోవూరు మధు, రాంప్రసాద్, చింతపంటి వెంకట రమణయ్య, బాల బొమ్మ వెంకటేశ్వర్లు, షేక్ అకీమ్, రామచంద్రయ్య, పరంధామయ్య తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారులు ట్రాఫిక్ నియమాలు పాటించాలి



కోవూరు, ఏప్రిల్ 20 ప్రభాతవార్త : రహదారిలో ప్రయా ణించే ద్విచక్ర వాహనచోదకులు తప్పనిసరిగా ట్రాఫిక్ నియమాలు పాటించాలని ట్రైనీ డీఎస్పీ శివప్రియ అన్నా రు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు శనివారం రాత్రి కోవూరు పరిధిలోని పలు ప్రాంతాల్లో వాహనాలు తనిఖీ కార్యక్రమాన్ని సీఐ సుధాకర్‌రెడ్డితో కలిసి చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రహదారిలో ప్రయా ణించే ద్విచక్ర వాహన చోదకులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. లైసెన్సు లేకుండా మద్యం సేవించి వేగంగా వాహనాలు నడపడం ప్రమాదాలకు దారి తీస్తుందన్నారు. చిన్న పిల్లలకు వాహనాల డ్రైవింగ్ ఇస్తే ఏమైనా ప్రమాదాలు జరిగిన సమయంలో పెద్దలు ఇబ్బంది పడే పరిస్థితి వస్తుందన్నారు. అదేవిధంగా రాంగ్ రూట్‌లో ప్రయాణించడం ఇతరులకు ఇబ్బందితో పాటు ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందన్నారు. అదేవిధంగా వాహనాల్లో ప్రయాణించే సమయంలో మారణాయుధాలతో ప్రయాణిస్తే అటువంటి వారిప శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సందర్భంగా పలు వాహనాలను తనిఖీ చేసి జరిమానాలతో పాటు పలు వాహనాలను సీజ్ చేయడం జరిగింది.

## బెంగాల్ లో వెంటనే రాష్ట్రపతి పాలన అమలు చేయాలి



నెల్లూరు , ఏప్రిల్ 20 ప్రభాతవార్త విద్య ఆదివారం ఛత్రపతి శివాజీ సేన ఆధ్వర్యంలో నగరంలోని స్థానిక గాంధీ బొమ్మ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా శివాజీ సేన మరియు ఇతర హిందూ సేన నాయకులు మాట్లాడుతూ, వక్ఫ్ చట్టంపై నిరసనలకు హిందువుల ఇళ్లపై దాడులు చేయడానికి సంబంధం ఏమిటని ప్రశ్నించారు. బెంగాల్ లో ముర్షిదాబాద్ లాంటి ప్రాంతాలు పాకిస్తాన్ కన్నా ప్రమాదకరమైన ప్రాంతాలుగా మారాయని హిందువుల ధన మాన ప్రాణాలపై దాడులు జరుగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేసారు. ఒకే కుటుంబానికి చెందిన తండ్రి కొడుకుల్ని ఇంటి నుండి బయటికి లాగి చంపడం, హిందూ మహిళలపై అత్యాచారాలు, హిందువుల ఆస్తులు లూటీలు చూస్తుంటే అక్కడి రాష్ట్ర ప్రభుత్వం చోద్యం చూస్తుందని, శాంతి భద్రతలను పరిరక్షి ంచడంలో బెంగాల్ ప్రభుత్వం విఫలం అయినందున బెంగాల్ లో వెంటనే రాష్ట్రపతి పాలన విధించాలని వారు డిమాండ్ చేసారు. హిందువులలో ఐక్యత లేని కారణంగా బెంగాల్ ఇటువంటి దాడులు జరుగుతున్నాయని , హిందువులు మేలుకోకుంటే ఈ ఉన్మాద దాడులు దేశం అంతా వ్యాపించే ప్రమాదం ఉందని వారు తెలియచేసారు. ప్రపంచ శాంతిని కోరుకునే హిందువులపై జరిగే దాడులను దేశ ప్రజలంతా మతాలకు అతీతంగా ఖండించాలని వారు కోరారు. అనంతరం బెంగాల్ లో మత చాంధస వాదుల చేతుల్లో ప్రాణాలు కోల్పోయిన వారికి కొవ్వొత్తులతో నివాళి అర్పించారు. అనంతరం గాంధీ బొమ్మ సెంటర్ నుండి ర్యాలీగా వెళ్లి ట్రంక్ రోడ్డులోని శివాజీ సెంటర్ లో శివాజీ మహారాజ్ విగరహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో శివాజీ సేన గౌరవ అధ్యక్షులు బత్తిన సాయి కుమార్ రెడ్డి,కార్యదర్శి మధు రెడ్డి , ఉపాధ్యక్షులు అశోక్ చౌదరి,సభ్యులు, పెరుమాళ్, స్వామి,మోహన్ రెడ్డి, హిందూ చైతన్య వేదిక నాయకులు నాగ శ్రీనివాస్, పి.జి. మహేష్, సొల్లేటి వెంకటేశ్వర్లు యస్వంత్, సుధీర్, మహిళా నాయకులు, లక్షీ ్మ, కృష్ణ వేణి, మాధవి,వి.హెచ్ .పి నాయకులు ఇతర హిందూ సంఘాల నాయకులు, మహిళలు న్యాయవాదులు పాల్గొన్నారు

## కప్పలదొరువులో ఉచిత వైద్య శిబిరం



**ముత్తుకూరు, ఏప్రిల్ 20, ప్రభాతవార్త :** మండలంలోని కప్పలదొరువులోని వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద గోని సిద్ధయ్య సహకారంతో తత్వజ్ఞ హాస్పిటల్ ట్రస్ట్ కేర్ సెంటర్ ఆధ్వర్యంలో ఆదివారం డాక్టర్ కె. తిరుమల ఉచిత వైద్య శిభిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో బిపి షుగర్, థైరాయిడ్, మలేరియా, టైపాయిడ్, డెంగ్యూ, చికెన్ గున్యూ, విష జ్వరాలు, తలనొప్పి (మైగ్రేన్), కీళ్ళ వాతం, కీళ్ళ నొప్పులు, కామెర్లు, గ్యాస్ ట్రుబుల్, ఉబ్బసం, ఊపిరితిత్తులకు సంబంధించిన వ్యాధులకు ఉచితంగా వైద్యం చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అధిక సంఖ్యలో తరలివచ్చి వైద్య శిబిరంలో పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు.

## సిఎం చంద్రబాబు నాయుడుతోనే రాష్ట్రాభివృద్ధి

### - టిడిపి ఐటి విభాగ నాయకులు తిరుములశెట్టి సతీష్ నాయుడు



**ముత్తుకూరు, ఏప్రిల్ 20, ప్రభాతవార్త :** సిఎం చంద్రబాబు నాయుడుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని టిడిపి ఐటి విభాగ నాయకులు తిరుముల శెట్టి సతీష్ నాయుడు పేర్కొన్నారు. ఆదివారం సర్వేపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి, ప్రియతమ నాయకులు, పెద్దలు నారా చంద్రబాబు నాయుడు 75వ పుట్టినరోజు వేడుకలు మండలంలోని బ్రహ్మదేవి గ్రామపంచాయతీలో నీ గిరిజన కాలనీలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించినారు. గిరిజనులకి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. బాణసంచా పేల్చి కార్యక్రమం కోలాహలంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి ఐటి విభాగ నాయకులు తిరుములశెట్టి సతీష్ నాయుడు మాట్లాడుతూ సీఎం చంద్రబాబు ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ప్రతి పేదవాడి ఆకలి తీర్చేందుకు అన్న క్యాంటీన్ ద్వారా రూ.5 లకే భోజనం అందిస్తున్నట్లు సీఎం సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమానికి సీనియర్ నాయకులు చిల్లకూరు భాస్కర్ రెడ్డి, మాజీ ఎంపీపీ దినయ్య, అలిముత్తు, అత్తిపాటి సురేష్, సీనియర్ నాయకులు, దాసరి శివకుమార్, పసుపులేటి శివకుమార్, సాగునీటి డైరెక్టర్ గంగపట్నం రమణయ్య, సురేందర్ రెడ్డి, మేకల శివ, పల్లల కిష్టయ్య, బెల్లంకొండ పెంచలయ్య, కాకులూరు కొండయ్య, బాలరాజు, సీనియర్ నాయకుడు పాకం చెంచయ్య, నెల్లూరు వెంకటస్వామి, బుల్లి, మాజీ వార్డు నెంబర్ సంజీవులు, తంబి శ్రీను, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా సిఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు



**చేజర్ల ఏప్రిల్ 20 ప్రభాతవార్త:** :మండల కేంద్రమైన చేజర్ల బస్టాండ్ సెంటర్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు 75 వ జన్మదిన వేడుకలను తెలుగుదేశం పార్టీ మండల నాయకులు ఆదివారం ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా రాష్ట్ర దేవాదాయ ధర్మదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పిలుపు మేరకు సిఎం చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలను పండుగలా నిర్వహించారు. చేజర్ల మండలంలోని అన్ని గ్రామాల నుండి నాయకులు,కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. చేజర్ల బస్టాండ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన భారీ కేకును కట్ చేసి తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలకు, అభిమానులకు పంచిపెట్టారు. అలాగే సిఎం చంద్రబాబునాయుడు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.అలాగే ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం తెలుగుదేశం పార్టీనాయకులు మాట్లాడుతు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు.ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీనాయకులు రావి పెంచలరెడ్డి, అచ్చాల నారాయణరెడ్డి, సోమశిల ప్రాజక్టు ఛైర్మన్ ఏలూరు కేశవచౌదరి,అన్నలూరు శ్రీనివాసులునాయుడు, కొమ్మి రమేష్ నాయుడు, కొమ్మి సిద్దుల నాయుడు, తలపలనేని జయంతులనాయుడు, మోదేపల్లి పెంచలనాయుడు, ఉడాతా పెద్ద హాజరత్తయ్య, రావి కృష్ణా రెడ్డి,రావి ప్రసాద్‌రెడ్డి, నాయకులు,కార్యకర్తలు పాల్గోన్నారు.

## ప్రజా సేవ కోసం అనునిత్యం శ్రమించే నాయకుడు సిఎం చంద్రబాబు నాయుడు



**ముత్తుకూరు, ఏప్రిల్ 20, ప్రభాతవార్త :** ప్రజా సేవ కోసం అనునిత్యం శ్రమించే నాయకుడు సిఎం చంద్రబాబు నాయుడు అని మండల ప్రధాన కార్యదర్శి మల్లికార్జున యాదవ్ కొనియాడారు. ఆదివారం మండలంలోని ముత్తుకూరు సెంటర్లో సీఎం చంద్ర బాబు నాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల ప్రధాన కార్యదర్శి మల్లికార్జున యాదవ్ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల, నిరుపేదల అభివృద్దే ధ్యేయంగా సీఎం పనిచేస్తున్నారని అన్నారు. అలుపెరగని నిత్యకృషీవలుడు, అభివృద్ధి ప్రదాత సీఎం చంద్రబాబు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పల్లం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి నీల మల్లికార్జున యాదవ్, మాజీ ఉపసర్పంచ్ సుంకర సీనయ్య, ఎల్లయ్య, మనీ, ముత్యం గౌడ్. తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణపట్నంలో సిఎం చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు



**ముత్తుకూరు, ఏప్రిల్ 20, ప్రభాతవార్త :** కృష్ణపట్నం గ్రామంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా కేకు కట్ చేసి, స్వీట్లు పంచి పెట్టారు. మజ్జిగ, వాటర్ చలివేంద్రం ప్రారంభించారు. తెలుగుదేశం సీనియర్ నాయకులు యేకొల్లు కోదండ రామయ్య, కృష్ణపట్నం సర్పంచ్ మోచర్ల వజ్రమ్మ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, జనసేన బిజెపి నాయకులు కార్యక్రమంలో కేకు కట్ చేసి, స్వీట్లు పంచి పెట్టారు. అనంతరం మజ్జిగ, వాటర్ చలివేంద్రం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గూడలి మధుసూదన్ రావు, కరణం ఏడుకొండలు, యేకొల్లు మురళి బాబు, తొండమనాటి శ్రీనివాసులు (వాసు), ఇంజేపల్లి ఆదిశేషయ్య, దొడ్లసురేష్, కరణం సురేంద్ర, అక్కయ్య గారి గణేష్, బుచ్చింకారి పోలయ్య , గోని నాగరాజు, అఖిల్, గుడి ఏడుకొండలు రెడ్డి, పుచ్చలపల్లి సుబ్రహ్మణ్యం రెడ్డి మర్రి సుబ్రహ్మణ్యం, సూర్య, ఏడుకొండలు (కాటమరాయుడు) పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర సృష్టికర్త సీఎం చంద్రబాబు



**విడవలూరు, ఏప్రిల్ 20, ప్రభాతవార్త :** స్వర్ణాంధ్ర సృష్టికర్త అమరావతి రాజదాని స్వాప్నికుడు,ఆంధ్రుల ఆత్మగౌరవం భావితరాల స్ఫూర్తి, 75 ఏళ్ల నవ యువకుడు నారా చంద్రబాబు నాయుడుకి కోవూరు నియోజకవర్గ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆదేశాలు మేరకు విడవలూరు మండలంలో జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఐటీడీపీ సత్తిబాబు సత్యం రెడ్డి, చెముకుల కృష్ణ చైతన్య మాట్లాడుతూ తెలుగుగంగ, సోమశిల, పట్టిసీమ, వెలుగోడు, పోలవరం లాంటి ప్రాజెక్టుల సాధన, ఐటీ పారిశ్రామిక ప్రగతి ఉపాధి అవకాశాల్లో చంద్రబాబు ఉన్నారు. ప్రపంచ పటంలో ఎక్కడికి పోయినా తెలుగు జాతి కనిపిస్తుంద అంటే కారణం ముఖ్యమంత్రి అన్నారు. బీసీలు, దళితులు, గిరిజన సంక్షేమంలో విభజిత ఆంధ్రప్రదేశ్లో అమరావతి రాజధాని సాధనలో ఉన్న స్వాప్నికుడు సీఎం చంద్రబాబు నాయుడు లాంటి నాయకత్వంలో పని చేస్తున్నందుకు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలుగా గర్వంగా ఉందన్నారు. మరోసారి ఆ దార్శనిక విజనరీ ముఖ్యమంత్రికి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి ప్రజలకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జ్ అడపాల శ్రీధర్ రెడ్డి, బెజవాడ వంశీకృష్ణారెడ్డి, గోవర్ధన్ రెడ్డి, పాశం శ్రీహరి రెడ్డి, పొన్నలూరు పురంధర్ రెడ్డి, సమాధి శ్రీనివాసులు, చెముకుల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా వేదికలో పరిష్కారం



**కొడవలూరు, విడవలూరు, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:** మండల తహసిల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక ను మండల ప్రజలు వినియోగించుకోవాలని తహసిల్దార్ స్ఫూర్తి రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రజా వేదికలో మండల స్థాయి అధికారులు హాజరు కావడం జరుగుతుంది. ఈ ప్రజా వేదిక ఉదయం 10 మధ్యాహ్నం రెండు గంటల వరకు జరుగును ప్రజలు సమస్యలను తెలిపి రసీదు పొంది పరిష్కరించుకోవాలని కోరారు.

## సీఎం జన్మదిన వేడుకలు



**కొడవలూరు, ఏప్రిల్ 20, ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుక సందర్భంగా నియోజకవర్గం శాసన సభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి,నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సూచనల మేరకు కేకు కట్ చేసి, చలివేంద్రం ప్రారంభించిన తెలుగుదేశం పార్టీ నాయకులు మండలం నార్త్ రాజుపాలెం సెంటర్లో సీఎం జన్మదిన వేడుకలు నిర్వహించి మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల ఆశీస్సులతో చంద్రబాబు నాయుడు నిండు నూరేళ్ల ఆరోగ్యంగా ఉండాలి, ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి ఆ భగవంతుని ఆశీస్సులు ఆయనపై ఉండాలని కోరుకున్నారు. 1995లో ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎలా పనిచేశారో అదే స్ఫూర్తితో ఇప్పటికీ పని చేస్తున్నటువంటి ఏకైక ముఖ్యమంత్రి చంద్ర బాబు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంథాలయం సంస్థ మందపాటి ప్రవీణ్ కుమార్ రెడ్డి, కరకటి మల్లికార్జున, పాటూరి రమేష్ బాబు, తువ్వర. ప్రవీణ్ కుమార్, రామన్నపాలెం నీటి సంఘ అధ్యక్షులు, మద్దిపాటి రమణారెడ్డి, మయూరి సిద్ధార్థ బండి. కిరణ్ కుమార్, కుట్టి, కరుటూరి మురళి, డేగ దయాకర్ రెడ్డి, నాశం. ప్రసాద్, గోళ్ళ బాబీ, బండి కుంబేలె, ఆర్. విల్సన్, కోవూరు తిరుపాలు, జగదీశ్, అన్నం. శ్రీను, బ్రహ్మయ్య, రామకృష్ణ, శ్రీనివాస్ యాదవ్ , కొమర వెంకటేశ్వర్లు గౌడ్, వరగాని వెంకటేశ్వర్లు, సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు వెంకయ్య నాయుడు, తుమ్మలపెంట వినోద్, సూరి వినోద్ , అవినాష్, నిఖిల్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి అంటే చంద్రబాబుదే కామేశ్వరమ్మ



**విడవలూరు, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:** రాష్ట్రం అభివృద్ధి బాటలో అభివృద్ధి చెందాలంటే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకే సాధ్యమని టిడిపి మండల మహిళా నాయకురాలు కామేశ్వరమ్మ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి 75వ జన్మదిన వేడుకలు పుష్కరించుకొని ఆయురారోగ్యాలతో ప్రజా సేవకుడిగా ఉండాలి ఆయన అడుగుజాడల్లో కార్యకర్తలుగా పని చేయడం ఎంతో సంతోషకరమైన విషయమని ఆమె కొనియాడారు. 1996లో ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కామాక్షి నగర్ కాలనీకి సిమెంట్ రోడ్ ఏర్పాటు చేశారు. ఈరోజు మరల కూడా శ్రీకారం చుట్టడం ఎంతో సంతోషమని తెలియజేశారు. అలాగే మండల కేంద్రంలో సంఘమిత్ర, విద్యాశాఖ కార్యాలయాలకు వెళ్లే వీధి కొన్నాళ్ల నుండి అభివృద్ధికి చెందక ప్రభుత్వ అధికారులు అనేక ఇబ్బందులు పడేవారు. కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లగా వెంటనే స్పందించి ఎన్ఆర్ఈజీఎస్ పథకం ద్వారా సిమెంట్ రోడ్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో భవనమ్మ, సుమలత కార్యకర్తలు పాల్గొన్నారు

## దామిశెట్టి మృతికి సంతాపం

**బిట్రగుంట ఏప్రిల్ 20 ప్రభాతవార్త :**కావలి వైస్సార్సీపీ నేత దామిశెట్టి శ్రీనివాసులు నాయుడు అకాలమృతికి పిసిసి అధికారప్రతినిధి ఎల్. సురేష్ బాబు తీవ్ర సంతాపం వ్యక్తం చేసారు. శ్రీనివాసులు నాయుడు కాంగ్రెస్ పార్టీ లో కీలక పాత్ర పోషించి పార్టీ అభ్యునతికి కృషిచేసారని కొనియాడారు. ఆయన మృతి పట్ల సంతాపం వ్యక్తంచేస్తూ వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.

## చాకిరేవుమాన్యం పైన సర్వహక్కులు ఉన్నాయి



**బిట్రగుంట ఏప్రిల్ 20 ప్రభాతవార్త :** బోగోలు మేజర్ పంచాయతీ లోని గంగతిప్ప వద్ద గల భూములు చాకిరేవు మాన్యం కింద తమ పూర్వికులకు ఇస్తే వంశపారాంపర్యంగా తనకు పూర్తి హక్కులు కలిగివున్నానని మాజీ ఎంపిటిసి సభ్యులు టిడిపి నేత చిలకపాటి వెంకటేశ్వర్లు చెప్పారు. బోగోలు పంచాయతీ లోని ఎస్టి కాలనీ లో ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైసిపి మండల కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు తో పాటు ఎంపిటిసి సుందరరాజ్, మేకల శ్రీనివాసులు శనివారం తనపైన వారి పార్టీ కార్యాలయం లో చేసిన ఆరోపణలను ఆయన ఖండించారు. చాకిరేవు మాన్యం భూములకు తన పేరు తో 1997 సంవత్సరంలో పాసుబుక్ లు కూడా పొండిఉన్నని ఆయన విలేకరులకు చూపించారు. రెండుసార్లు ఎంపిటిసి గా గెలుపొందిన తనపైన పదే పదే ఆరోపణలు చేస్తునందున నా వ్యక్తిగత పరువుకు భంగం కలిగినందున వారిపై పరువునష్టం దావా వేయపోతున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం గిరిజన కాలనీలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదిన దిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో టీడీపీ మండల మహిళ నాయకురాలు అరుణమ్మ, నేతలు గనిపినేని నాగరాజు, ఆర్పుతారాజు (మాక ), బోగిరి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పురుగు మందు తాగి రైతు మృతి



**బిట్రగుంట ఏప్రిల్ 20 ప్రభాతవార్త :** బోగోలు మండలం తాళ్లూరు గ్రామానికి చెందిన యేసుపోగు మొలకయ్య తండ్రి రామయ్య, వయస్సు( 47) అనునతను తన యొక్క ఇద్దరు కుమార్తెలకు అప్పులు చేసి వివాహలు చేసి అనంతరం తనకున్న 2ఎకరాలు పొలానికి నీటి వసతి లేనందున అప్పులు చేసి బోర్లు వేయగా అందులో నీళ్ల పడకుండా ఉండి, వ్యవసాయం లో నష్టం రాగ అతను అప్పులు ఎలా తీర్చాలో తెలియక ఈనెల 19 సాయంత్రం సుమారు 5గంటల సమయంలో తన పొలంలో పురుగు మందు తాగగా అతనిని చెన్నై రాజీవ్ గాంధీ ఆసుపత్రి కి తీసుకొని వెళ్లడంలో మార్గ మధ్యలో చనిపోయారు అని ఎఎస్ఐ కోటేశ్వరరావు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు అయన పేర్కొన్నారు.

## సంగంలో అట్టహాసంగా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు





**సంగం ఏప్రిల్ 20 ప్రభాతవార్త :** మండలకేంద్రమైన సంగంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలు తెలుగుదేశం నాయకులు అట్టహాసంగా నిర్వహించారు. సంగమేశ్వరుని సన్నిధిలో ప్రత్యేకంగా అభిషేకాలు,పూజలు నిర్వహించారు. బస్టాండ్ సెంటర్‌లో కేకు కట్ చేసి సంబరాలు నిర్వహించారుర. బాలికల వసతి గృహంలో విద్యార్దులకు బిస్కెట్లు పంపీణి చేశారు.అలాగే రోగులకు బ్రెడ్లు పంపీణి చేశారు.ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గుండ్ల పల్లి శ్రీనివాస్‌యాదవ్, కర్నాటి రవీంద్రరెడ్డి,నీటి సంఘం అధ్యక్షులు సూరా శ్రీనివాసులురెడ్డి,సర్పంచ్ ఆనం ప్రసాద్‌రెడ్డి, బాణా శ్రీనివాసులురెడ్డి, ఉక్కాల శ్రీనివాసులు, పగడాల రఘురామయ్య, శ్రీనివాస్ చౌదరి, మాగం గిరి, బాబు జెండాదిబ్బ నాయకులు నెల్లూరు పెంచలయ్య,తాళ్లూరు కిషోర్, సయ్యద్ సన్నావుల్లా, పటాన్ ఫయాజ్, షేక్ సర్దార్, గోవాడి చంద్రశేఖర్, మర్రిపాడు నాయకులు భీమేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గోన్నారు.

## కలయిక విజ్ఞానకేంద్రం వేసవి శిక్షణా శిబిరం



**కావలి, ఏప్రిల్ 20, ప్రభాతవార్త :** కావలి పట్టణం లోని కలయిక విజ్ఞానకేంద్రం ఆధ్వర్యంలో ఈ నెల 24వ తేదీనుంచి వేసవి శిక్షణాశిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఆదివారం కావలి రామ్మూర్తిపేటలోని షిరిడిసాయిమందిరం వద్ద ఉన్న కలయిక విజ్ఞానకేంద్రంలో సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఈ విజ్ఞానకేంద్రం కన్వీనర్లు యిలింద్ర లావణ్య, జి.రాంప్రసాద్, సలహా దారులు, విశ్రాంత ప్రధానోపాధ్యాయిని చాకలికొండ శారదలు మాట్లాడారు. విద్యార్ధులకు వేసవి శెలవులు ప్రారంభమవుతున్న దృష్ట్యా పాఠశాలల విద్యార్ధులకు పాటలు, చిత్రలేఖనం, చక్కని చేతివ్రాత, ఇండోర్‌గేమ్స్‌లో శిక్షణ ఇచ్చేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నామన్నారు. దాదాపు 50 మంది విద్యార్ధులు వేసవి శిక్షణాశిబిరంలో పేర్లు నమోదు చేసుకున్నారన్నారు. ఇంకా చేరదలచిన విద్యార్ధులు ఈ నెల 23వ తేదీలోగా పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. వివరాలకు కలయిక విజ్ఞానకేంద్రాన్ని సంప్రదించాలని కోరారు. ఈ సమ్మర్ క్యాంప్ విజయవంతం అయ్యేందుకు అందరూ సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో హరినారపరెడ్డి, చెన్న వెంకటరామయ్య, గోపీకృష్ణ, ఎస్.రామచంద్రయ్య, ఎం.రజనీకాంత్, డాక్టర్ నితీష్, పార్వతీశంకర్, నాగలక్ష్మి, వేల్లరమ, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబువల్లే సాధ్యం



**కావలి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా, భవిష్యత్తుతరాలు బాగుండాలన్నా ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడే ఉండాలని తెలుగుదేశంపార్టీ నేతలు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదినం సందర్భంగా కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి ఆదేశాలతో కావలిలో ఆదివారం పట్టణ టిడిపి కమిటి ఆధ్వర్యంలో టిడిపికార్యాలయంలోజన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేకులు కట్‌చేసి జన్మదిన సంబరాలు చేశారు. కావలి ఏరియా వైద్యశాలలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణి చేశారు. అన్నా క్యాంటీన్‌లో ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. చేపట్టిన పలు కార్యక్రమాల్లో టిడిపి నేతలు మాట్లాడారు. ప్రజాసంక్షేమసారధి చంద్రబాబునాయుడన్నారు. భారత రాజకీయ చరిత్రకు వన్నెతెచ్చిన పాలనతో వెనుకడుగు వేయని పోరాటపటిమతో చంద్రబాబు ముందుకు నడిచారన్నారు. సాధించేవరకు విరామం ప్రకటించని కార్యదక్షతతో కోట్లాదిమందికి స్ఫూర్తినిచ్చే చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ స్వర్ణాంధ్రప్రదేశ్‌గా మారుస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదిన వేడుకల్లో బాగంగా కావలి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఏ.పికి చంద్రబాబు సిఎం కావడం, కావలికి ఎమ్మెల్యేగా దగుమాటి ఉండడం సంతోషంగా, గర్వకారణంగా ఉందన్నారు. బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికోసం ప్రతిక్షణం ఆలోచించేవ్యక్తి చంద్రబాబు అన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపారన్నారు. నిత్యం ప్రజాసేవలో నిమగ్నమవుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాభివృద్ధికి పాటుపడడంలో భగవంతుడు వారికి సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరారు. ఈ కార్యక్రమాలలో టిడిపి పట్టణ అధ్యక్షుడు గుత్తికొండ కిషోర్‌బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతిబాబురావు, రాష్ట్ర కార్యదర్శి మాజీ ఎఎంసి ఛైర్మన్ మలిశెట్టి వెంకటేశ్వర్లు, టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రముఖ న్యాయవాది పొట్లూరి శ్రీనివాసులు, మాజీ మున్సిపల్ ఛైర్‌పర్సన్ పోతుగంటి అలేఖ్య, ప్రాసప్రవీణ అన్నదాతమణి, దేవరకొండ శ్రీను,ఆలా శ్రీనివాసులు, కండ్లగుంట మధుబాబునాయుడు, పట్టణ టిడిపి మహిళా అధ్యక్షురాలు అర్షియాబేగం, కావలి నియోజకవర్గ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షురాలు కొల్లూరు అశ్విని, ఏరియా వైద్యశాల డైరక్టర్లు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## వరల్డ్‌వైడ్ ముగ్గులపోటీలలో 7వ స్థానంలో నిలిచిన సంధ్య చంద్రమౌళి

### సంధ్య చంద్రమౌళిని సత్కరించిన ఎమ్మెల్యే



**కావలి, ఏప్రిల్20 ప్రభాతవార్త :** వరల్డ్‌వైడ్ ముగ్గుల పోటీలలో 7వ స్థానంలో నిలిచిన కావలికి చెందిన సంధ్య చంద్రమౌళిని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి దుశ్శాలువాతో ఘనంగా సత్కరించి అభినందించారు. కావలి ముసునూరులోని టిడిపి కార్యాలయంలో ఆమెను ఎమ్మెల్యే గౌరవించి అభినందించారు. ఏపీఏ వారు నిర్వహించిన ఈ పోటీలలో టాప్ వందలో విన్నర్స్‌లో 7వ స్థానంలో నిలిచి కావలి బావుటాను ఎగురవేసిన ఘనత సంధ్య చంద్రమౌళికి దక్కిందని కొనియాడారు. మూడు, నాలుగు సంవత్సరాలనుంచి ఏ ప్రాంతంలో ముగ్గుల పోటీలు నిర్వహించినా ప్రత్యేక బహుమతులను కైవసం చేసుకుని కావలి కీర్తిబావుటాను ఎగురవేస్తున్న ఘనత సంధ్య చంద్రమౌళికి దక్కిందన్నారు. ఆమె మరెన్నో ఉన్నత బహుమతులు అందుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి కావలి నియోజకవర్గ లీగల్ కన్వీనర్ గుంటుపల్లి రాజ్‌కుమార్‌చౌదరి, ఆమె భర్త చంద్రమౌళి శ్రీకాంత్, కుమారుడు కృష్ణరవితేజలు పాల్గొన్నారు.

## శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయ ఛైర్మన్‌గా వాకాటి రాఘవేంద్ర రావు ఎన్నిక



**పొదలకూరు, ఏప్రిల్ 20, ప్రభాతవార్త :** పొదలకూరు పట్టణంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయ ఛైర్మన్‌గా వాకాటి రాఘవేంద్ర రావుని ఆర్యవైశ్య ఆలయ సభ్యులు ఎన్నుకున్నారు. పట్టణంలో ఆదివారం ఆలయ ప్రాంగణంలో ఎన్నిక ప్రక్రియను ప్రారంభించారు. ఛైర్మన్ అభ్యర్థులుగా వాకాటి రాఘవేంద్ర రావు (ప్రసాద్), ఆదురు వెంకట సుబ్బయ్య పోటీపడ్డారు. హోరాహోరీగా జరిగిన ఈఎన్నికల్లో 165 ఓట్ల ఆధిక్యంతో వాకాటి రాఘవేంద్ర రావు గెలుపొందారు. ఆయనకు 269 ఓట్లు, ఆదురు వెంకట సుబ్బయ్యకు 104 ఓట్లు పోలైయ్యాయి. 165 ఓట్లతో భారీ ఆధిక్య మెజారిటీతో రాఘవేంద్ర రావు విజయం సాధించడం జరిగింది. ఈ ఛైర్మన్ ఎన్నికకు తన మీద నమ్మకంతో అత్యధిక ఓట్లు వేసి తన విజయానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు అంటూ ఛైర్మన్‌గా ఎంపికైన వాకాటి రాఘవేంద్ర రావు కృతజ్ఞతలు తెలిపారు. పొదలకూరు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థాన అధ్యక్ష ఎన్నికలకు సహకరించినటువంటి నెల్లూరు జిల్లా రూరల్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు అమర్తలూరు చెంచయ్యకి, పొదలకూరు మండల అధ్యక్షుడు తన్నీరు సురేష్ బాబుకి పొదలకూరు టౌన్ అధ్యక్షుడు గుర్రం మీరామధుకి నెల్లూరు జిల్లా ఆర్యవైశ్య సంఘం రూరల్ సెక్రటరీ పొట్టి సుధాకర్‌కి, సర్వేపల్లి నియోజకవర్గ అగ్రికల్చర్ మార్కెట్ డైరెక్టర్ పెంద్యాల ప్రభాకర్‌కి ఎన్నిక సహకరించినటువంటి ఇతర ఆర్యవైశ్య ప్రముఖుల అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ప్రశాంతమైన వాతావరణంలో సామరస్య పూర్వక వాతావరణంలో ఎన్నికలు జరగడంమంచి శుభపరిణామం అన్నారు. శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానానికి సంబంధించినటువంటి నగదు నిల్వలను నూతన కమిటీకి ప్రతి ఒక్కరూ అప్పగించాల్సిందిగా కోరారు. అంతేకాకుండా ఈ ఎలక్షన్‌కు సహకరించినటువంటి శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థాన పూర్వ కమిటీ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## సిఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు



**సీతారామపురం ఏప్రిల్ 20 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75 వ జన్మదిన వేడుకలను ఆదివారం సీతారామపురం బస్టాండ్ సెంటర్‌లో టిడిపి మండల ప్రధాన కార్యదర్శి పిడుగు రమేష్ టిడిపి నాయకులు దేవర వెంకటేశ్వర్లు పసుపులేటి వికాస్ బాబుల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. పుట్టిన రోజు కేకును మాజీ మండల కన్వీనర్ మొత్తం శెట్టి చెన్నకేశవులు మండల సీనియర్‌నాయకులు గాజుల పల్లి చంద్రారెడ్డిల చేతుల మీదుగా కేకు కట్ చేయించారు. మాట్లాడుతు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రగా తీర్చిదిద్ది ప్రపంచ పటంలో అగ్రగామిగా నిలిపే ఏకైక దమ్మున్న నాయకుడు నిరంతర ప్రజా సేవకుడు ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు అయన జీవితం నేటి భవిష్యత్తు తరాల రాజకీయనాయకులకు స్ఫూర్తి దాయకమన్నారు. ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు సారధ్యంలో ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆధ్వర్యంలో సీతారామపురం మండలం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని అన్నారు.ఈకార్యక్రమంలో మాజీ మండల ఉపాధ్యాక్షులు ఎస్ .రాజశేఖర్, టిడిపి జిల్లా అధికారప్రతినిధి సింగాల నాగేష్‌యాదవ్, జిల్లా ఎస్‌సిసెల్ నాయకుడు నేలటూరు జాషువా,జనసేన మండల నాయకుడు బోగినేని కాశిరత్తయ్య, టిడిపినాయకులు కరుణాకర్‌రెడ్డి, కాజా మొద్దీన్, పెద్ద గౌస్, ఓబయ్య, శేఖర్, రఘురామయ్య,తిరపతయ్య,ఏడుకోండలు, పాల్గోన్నారు.

## ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలు



**సైదాపురం, ఏప్రిల్ 20, ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలు మండల కేంద్రమైన సైదాపురం లోని బస్టాండ్ ప్రాంతంలో టీడీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేసి చంద్రబాబునాయుడు ఫ్లెక్సీకి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా, తెలుగు ప్రజల ఉన్నతే లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారని ఆయన నిండునూరేళ్ల ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కట్టా మోహన్‌కృష్ణారెడ్డి, సీనియర్ టీడీపీ నాయకులు పెమ్మసాని దిలీప్ చౌదరి, అమ్మినేని సుబ్రహ్మణ్యంనాయుడు, రమణయ్యనాయుడు, నలమారు వెంకటేశ్వర్లురెడ్డి, కరణం శ్రీనివాసులునాయుడు, కేపీ రాజు, సురేంద్ర, రాఘవరెడ్డి, శ్రీనివాసులు నాయుడు, తదితరులు పాల్గొన్నారు.


CLASSIFIEDS

**CHANGE OF NAME**

★ By this deed I, **MOHAMMED BILAL** S/O MOHAMMED AYUB undersigned that i infrom to you that my wife by name **SHAIK GULZAR** (New Name) WAHEDA BEGUM (Old Name) Resident at 16-4-1775/2, 4Th Street, Haranadhapuram, Nellore District (A.P)- 524003. Solemnly declare.
**(Ro.No.2570)**

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

